
సాక్షి
బాపట్ల
సోమవారం ၊ 15 ၊ ఏప్రిల్ ၊ 2024



అన్నమయ్య సంకీర్తన ఉచిత శిక్షణ

తెనాలిఅర్బన్: అన్నమయ్య సంకీర్తన ఉచిత శిక్షణ తరగతులను కొండిపి వసుంధర ఆధ్వర్యంలో కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో ఆదివారం ప్రారంభించారు.



సాగర్ నీటిమట్టం

విజయపురిసౌత్: నాగార్జునసాగర్ నీటిమట్టం ఆదివారం 509.40 అడుగుల వద్ద ఉంది. కుడికాలువకు 5,496, ఎస్ఎల్బీసీకి 800 క్యూసెక్కులు విడుదలవుతోంది.

బండ్లమ్మకు ప్రత్యేక పూజలు



చందోలు(పిట్టలవానిపాలెం): చందోలులో ఉన్న బగళాముఖ బండ్లమ్మ దేవాలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పసుపు, కుంకుమలతో అర్చనలు, అభిషేకాలు జరిపించారు.

న్యూస్‌రీల్

ఓటు హక్కు వినియోగమే నిజమైన నివాళి

ఎన్నికల అధికారి పి.రంజిత్‌బాషా



బాపట్ల: భారత రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటుహక్కును అందరూ వినియోగించుకున్నప్పుడే రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేడ్కర్‌కు అర్పించే ఘన నివాళి అని కలెక్టర్ పి రంజిత్‌బాషా పేర్కొన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకలు ఆదివారం జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత జ్యోతి వెలిగించి అనంతరం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి కలెక్టర్ పి.రంజిత్‌బాషా పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఆయన మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్య్రం వచ్చిన తరువాత దేశ ప్రజలందరూ అన్ని హక్కులతో స్వేచ్ఛగా జీవించడానికి ముఖ్య కారణం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ప్రసాదించిన రాజ్యాంగమేనన్నారు. సామాజిక అంతరాలపై అలుపెరుగని పోరాటం చేసిన మహనీయులు అంబేడ్కర్ అన్నారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సత్తిబాబు, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి రాజ్‌డెబోరా, మత్స్య శాఖ ఏడీ సైదా, జిల్లాలోని సాంఘిక సంక్షేమ శాఖ హాస్టల్ అధికారులు పాల్గొన్నారు.

ఆధునిక చిత్రకళలో మార్పులను స్వాగతించాలి



విజయవాడకల్చరల్: ఆధునిక చిత్రకళలో వస్తున్న మార్పులను స్వాగతించాలని ప్రపంచ తెలుగు చిత్రకారుల సమాఖ్య అధ్యక్షుడు ప్రొఫెసర్ ఎస్ఎం పిరాన్ అన్నారు. చిత్రకారుల సమాఖ్య ఆధ్వర్యాన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి సందర్భంగా స్వరాజ్య మైదానంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద చిత్ర కళాంజలి పేరుతో చిత్ర కళా ప్రదర్శన, చిత్రకారులకు సన్మానం, విగ్రహ రూప శిల్పి శివప్రసాద్ ఆత్మీయ సత్కార కార్యక్రమం నిర్వహించారు. చిత్రకారుడు పిరాన్ చిత్ర కళ ఆధునికత అంశంగా ప్రసంగించారు. సంస్థ ప్రధాన కార్యదర్శి కె.బాలయోగి మాట్లాడుతూ భారతీయ చిత్రకళ ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తోందని తెలిపారు. జాయింట్ సెక్రటరీ మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రపంచ తెలుగు చిత్రకారుల సమాఖ్య ద్వారా బాల బాలికలకు శిక్షణనిస్తున్నట్లు తెలిపారు. చిత్ర కళావర్క్‌షాప్‌లో 30 మంది చిత్రకారులు పాల్గొన్నారు.

వైభవం.. కల్యాణోత్సవం



ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): దుర్గా మల్లేశ్వర స్వామి వారి ఆలయ ప్రాంగణంలో షష్ఠిని పురస్కరించుకుని వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి వారి కల్యాణోత్సవం ఆదివారం వైభవంగా నిర్వహించారు. అమ్మవారి ఆలయ ప్రాంగణంలోని ధర్మపథం వేదికపై ఉత్సవ మూర్తులకు ఆలయ వైదిక కమిటీ సభ్యుడు యజ్ఞనారాయణ శర్మ, అర్చకులు కల్యాణోత్సవాన్ని శాస్త్రోక్తంగా జరిపించారు. ఆలయ ఈవో కేఎస్ రామరావు, పలువురు ఉభయదాతలు పాల్గొన్నారు. కల్యాణోత్సవం అనంతరం స్వామి వారికి తలంబ్రాలను సమర్పించగా, ఆ తర్వాత తలంబ్రాలను భక్తులకు పంపిణీ చేశారు. ఆ తర్వాత ఉత్సవ మూర్తులకు నిర్వహించిన పల్లకీ సేవలో పాల్గొనేందుకు భక్తులు పోటీ పడ్డారు. సేవలో పాల్గొన్న ఉభయదాతలకు ప్రత్యేక క్యూలైన్ మార్గం ద్వారా అమ్మవారి దర్శనానికి అనుమతించారు.

దుర్గమ్మ సేవలో దేవదాయ శాఖ కమిషనర్

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): దేవదాయ శాఖ కమిషనర్ ఎస్. సత్యనారాయణ ఆదివారం దుర్గమ్మను దర్శించుకున్నారు. వేద పండితులు ఆశీర్వచనం అందజేయగా, ఆలయ ఈవో రామరావు అమ్మవారి ప్రసాదాలను బహూకరించారు. ఆలయ ప్రాంగణంలోని లక్ష్మీ గణపతి విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రంలో కమిషనర్ సత్యనారాయణ భక్తులకు మజ్జిగ పంపిణీ చేశారు.

ఆగ్రహ జ్వాలలు



బాపట్ల రైల్వేస్టేషన్ సమీపంలో రోడ్డుపై కూర్చుని నిరసన తెలుపుతున్న ఎమ్మెల్యే కోన రఘుపతి



చీరాలలో నిరసన తెలుపుతున్న అసెంబ్లీ అభ్యర్థి కరణం వెంకటేష్ తదితరులు

- ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌పై దాడికి నిరసనలు
- జిల్లా వ్యాప్తంగా హోరెత్తిన ఆందోళనలు
- చీరాలలో నల్లబ్యాడ్జీలతో నిరసన
- అద్దంకిలో హైవేపై ఆందోళన
- అన్ని నియోజకవర్గాల్లోనూ నిరసనల హోరు



పర్చూరు బొమ్మల సెంటర్‌లో నిరసన తెలుపుతున్న అసెంబ్లీ అభ్యర్థి యడం బాలాజీ



నామ్ రహదారిపై నిరసన తెలుపుతున్న అద్దంకి అసెంబ్లీ అభ్యర్థి చిన హనిమిరెడ్డి

సాక్షి ప్రతినిధి, బాపట్ల: మేమంతా సిద్ధం బస్సు యాత్రలో భాగంగా విజయవాడలో రోడ్‌షో నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై దుండగులు హత్యాయత్నానికి తెగబడటంపై సర్వత్రా నిరసనలు వెల్లు వెత్తుతున్నాయి. శనివారంరాత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై ఆగంతకులు బలమైన వస్తువులతో దాడికి తెగబడ్డారు. ఈ దాడిలో ఆయన నుదిటిపైన బలమైన గాయం కావటంతో విషయం తెలుసుకున్న అధికార పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులతోపాటు ప్రజలు మరింత ఆందోళనకు గురయ్యారు. ముఖ్యమంత్రి ఆరోగ్య పరిస్థితులు తెలుసుకోవటంకోసం ప్రజలు రాత్రినుంచే టీవీల ముందు అతుక్కపోయారు. ఏకంగా రాష్ట్ర ముఖ్యమంత్రి పైనే దుండగులు దాడిచేయడంపై పార్టీ శ్రేణులు, ప్రజలు మరింత ఆగ్రహంతో ఊగిపోయారు. ఈ దాడి చంద్రబాబు ఆధ్వర్యంలోని ప్రతిపక్షాల కుట్రలో భాగమేనని అధికార పార్టీ శ్రేణులు మండి పడుతున్నాయి. దాడిని నిరసిస్తూ అధికార పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు రోడ్లెక్కారు. కొందరు నల్లబ్యాడ్జీలతో నిరసనలు తెలపగా మరి కొందరు రాస్తారోకో నిర్వహించారు.

- చీరాలలో వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి కరణం వెంకటేష్ నేతృత్వంలో పార్టీ నేతలు పెద్ద ఎత్తున స్థానిక అంబేడ్కర్ సెంటర్‌లో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ముఖ్యమంత్రిపై దాడిని ఖండించారు. ఈ దాడి చంద్రబాబు, ఆయన అనుచరుల పనేనని కరణం వెంకటేష్ ఆరోపించారు. అధికారం కావాలనుకుంటే ప్రజలమెప్పు పొంది ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికల్లో గెలిచి సాధించాలని సూచించారు. అంతేకానీ అందుకు భిన్నంగా భౌతిక దాడులకు తెగబడటం దుర్మార్గమన్నారు. ముఖ్యమంత్రిపై దాడిని ప్రతి ఒక్కరూ ఖండించాలని పిలుపునిచ్చారు.
- అద్దంకిలో ముఖ్యమంత్రిపై దాడిని నిరసిస్తూ అధికార పార్టీ అభ్యర్థి పానెం చిన హనిమిరెడ్డి ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలు స్థానిక రాష్ట్రీయ రహదారిపై నిరసన కార్యక్రమం నిర్వహించారు. కూటమి మూకలే ముఖ్యమంత్రిపై దాడి చేశాయని ఆయన విమర్శించారు. రాబోయే న్నికల్లో కూటమి పార్టీలకు ప్రజలు బుద్ధి చెప్పనున్నారన్నారు. ముఖ్యమంత్రిపై దాడిని నిరసిస్తూ పర్చూరులో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి ఎడం బాలాజీ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు స్థానిక బొమ్మల సెంటర్‌లో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డిపై జరిగిన దాడిని ఖండించారు. రాబోయే ఎన్నికల్లో చంద్రబాబు, కూటమి పార్టీలకు ప్రజలు బుద్ధి చెబుతారని హెచ్చరించారు.
- ముఖ్యమంత్రిపై దాడికి నిరసనగా రేపల్లె పట్టణంలో పార్టీ పట్టణ కన్వీనర్ రాధాకృష్ణమూర్తి ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలు స్థానిక అంబేడ్కర్ సెంటర్‌లో మోకాళ్లపై నడిచి నిరసన తెలిపారు. అధికార పార్టీ అభ్యర్థి ఈవూరి గణేష్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మోపిదేవి వెంకటరమణలు ముఖ్యమంత్రిపై జరిగిన దాడిని ఖండించారు. వేమూరు నియోజకవర్గం చుండూరు మండలం ఎడ్లపల్లిలో ముఖ్యమంత్రిపై దాడికి నిరసనగా చేపట్టిన నిరసన కార్యక్రమంలో పార్టీ అభ్యర్థి వరికూటి అశోక్‌బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై నిర్వహించిన దాడిని ఆయన ఖండించారు. అది చంద్రబాబు అండ్ కో పనేనని విమర్శించారు. ఇలాంటి దుర్మార్గాలకు వడిగడితే బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై జరిగిన దాడిని బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి ఖండించారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు వారికి బుద్ధి చెబుతారన్నారు. కర్లపాలెం సెంటర్‌లో పార్టీ శ్రేణులు టైర్లు తగలబెట్టి నిరసన తెలిపారు.

జగన్‌పై రాళ్లతో దాడి చేయటం హేయం

రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకట రమణారావు



రేపల్లె రూరల్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయ చరిత్రలో నూతన అధ్యాయాన్ని సృష్టించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై జరిగిన దాడి విచారకరమని రాజ్యసభ సభ్యుడు, వైఎస్సార్ సీపీ బాపట్ల జిల్లా అధ్యక్షుడు మోపిదేవి వెంకట రమణారావు అన్నారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మేమంతా సిద్ధం పేరుతో రాష్ట్రంలో జగనన్న నిర్వహిస్తున్న బస్సుయాత్రకు విశేషంగా వస్తున్న జనాదరణతో తమ మనుగడ ప్రశ్నార్థకమైందని గ్రహించిన చంద్రబాబు కూటమి పాశవిక చర్యలకు పూనుకుంటోందన్నారు. విజయవాడ నడిబొడ్డున తన రౌడీ మూకలను రెచ్చగొల్పి జగనన్నపై రాళ్లతో దాడిచేసిన నింధితులను కఠినంగా శిక్షించాలన్నారు. భవిష్యత్‌లో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ప్రజలను, కార్యకర్తలను రెచ్చగొట్టేవిధంగా ఎన్నికల సభల్లో ప్రసంగాలను చేస్తున్న చంద్రబాబుపై ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలని కోరారు.

ఏపీ ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ అండ్ సీడ్ డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడుగా నాగిరెడ్డి



నాగిరెడ్డిని సత్కరిస్తున్న అసోసియేషన్ నాయకులు

కొరిటిపాడు(గుంటూరు): ఆంధ్రప్రదేశ్ ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ అండ్ సీడ్ డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడిగా వజ్రాల వెంకట నాగిరెడ్డి రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గుంటూరులోని అసోసియేషన్ కార్యాలయంలో అసోసియేషన్ సర్వసభ్య సమావేశాన్ని ఆదివారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నూతన రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడుగా వి.వి.నాగిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఎన్. అశోక్‌రెడ్డి(కర్నూలు జిల్లా), కోశాధికారిగా కె.విజయ్‌కుమార్(ఎన్టీఆర్ జిల్లా), నలుగురు ఉపాధ్యక్షులు, నలుగురు కార్యదర్శులతో పాటు 52 మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు. వీరందరూ ఆదివారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు నాగిరెడ్డి మాట్లాడుతూ ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్, సీడ్ డీలర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. రైతులకు ఇబ్బందులు లేకుండా, వారు అడిగిన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు సరఫరా చేయాలని ఆయన వ్యాపారులకు సూచించారు. సేవాభావంతో అందరూ పనిచేస్తే తగిన గుర్తింపు ఉంటుందని చెప్పారు. సమావేశంలో పలు తీర్మానాలు చేసి, ఏకగ్రీవంగా ఆమోదించారు.

టీడీపీ అంతానికి సిద్ధం కావాలి

- హైదరాబాద్‌లో నరసరావుపేట వాసులతో ఆత్మీయ సమావేశం
- హాజరైన పార్లమెంటు, అసెంబ్లీ అభ్యర్థులు డాక్టర్ అనీల్, డాక్టర్ గోపిరెడ్డి



హైదరాబాదులో గజమాలతో డాక్టర్ అనీల్, డాక్టర్ గోపిరెడ్డిలను సన్మానిస్తున్న నగర వాసులు

నరసరావుపేట: రాష్ట్రంలో నలభై ఏళ్ల తెలుగుదేశం పార్టీని మూసివేయించేందుకు అందరూ చేతులు మడతపెట్టి సిద్ధం కావాలని వైఎస్సార్ సీపీ లోక్‌సభ, అసెంబ్లీ అభ్యర్థులు డాక్టర్ పి.అనిల్‌కుమార్‌యాదవ్, డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కోరారు. హైదరాబాద్‌లో నివాసం ఉంటున్న నరసరావుపేట నియోజకవర్గ వాసులతో నిజాంపేటలోని కొలను రాఘవరెడ్డి గార్డెన్స్‌లో ఆత్మీయ సమావేశం ఆదివారం నిర్వహించారు. అనిల్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ ఈ ఎన్నికలు ఒక చారిత్రాత్మకమైనవి అనే విషయం ప్రతి ఒక్కరూ గుర్తుంచుకొని భాగస్వాములు కావాలని కోరారు. ఈ ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ మరోసారి విజయం సాధిస్తే టీడీపీపై చావుదెబ్బ పడుతుందన్నారు. చంద్రబాబు వయస్సు 75ఏళ్లు అని, ఇవే అతని ఆఖరి ఎన్నికలు అన్నారు. ఈసారి ఓడిపోతే వచ్చే ఎన్నికలకు వైఎస్సార్ సీపీకి పోటీనే ఉండదన్నారు. డాక్టర్ గోపిరెడ్డి మాట్లాడుతూ దేశంలో లేని గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థను రాష్ట్రంలో తొలిసారిగా సీఎం జగన్ అమలు చేసి చూపించారన్నారు. దీని ద్వారా ప్రతి గ్రామంలో 11 మంది ఉద్యోగులను నియమించి, వలంటీర్ల ద్వారా పరిపాలనను ఇంటివద్దకే తీసుకొచ్చాడన్నారు. వందేళ్ల నాటి భూములకు రీసర్వే చేసి క్రమబద్ధీకరించారని పేర్కొన్నారు. ఇన్ని మంచిపనులు చేసిన సీఎం వైఎస్ జగన్‌కు అన్నీ వర్గాల ప్రజలు మద్దతు పలికి వచ్చే ఎన్నికల్లో విజయం సాధించేందుకు సహకారం అందజేయాలని కోరారు. తొలుత దివంగత వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

కనులపండువగా పుష్పార్చన



ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): ఇంద్రకీలాద్రిపై వసంత నవరాత్రోత్సవాల్లో ఆరో రోజైన ఆదివారం దుర్గగుడిలో అమ్మవారికి కాగడా మల్లెలు, జాజులతో అర్చన చేశారు. తొలుత ఆలయ ఈఓ కె.ఎస్. రామరావు దంపతులు, ఏఈఓ ఎన్. రమేష్‌బాబు, స్థానాచార్య శివప్రసాద్ శర్మ, వైదిక కమిటీ సభ్యులు రంగావజ్ఝుల శ్రీనివాసశాస్త్రి, మురళి అమ్మవారికి అర్చన చేయించే పుష్పాలతో అంతరాలయంలోని మూలవిరాట్‌ను దర్శించుకున్నారు. అనంతరం మేళతాళాలు, మంగళవాయిద్యాల నడుమ ఊరేగింపుగా పుష్పార్చన వేదిక వద్దకు చేరుకున్నారు. ఆలయ అర్చకులు వేద మంత్రోచ్ఛారణ చేస్తుండగా, అర్చకులు పుష్పాలతో అమ్మవారికి అర్చన నిర్వహించారు. అనంతరం అమ్మవారికి పంచహారతుల సేవ జరిగింది. అర్చన చేసిన పుష్పాలను భక్తులకు పంపిణీ చేశారు. భక్తులతో లక్ష్మీ గణపతి ప్రాంగణం సందడిగా మారింది.

జాగ్రత్తలతో అగ్నిప్రమాదాల నివారణ

జిల్లా అగ్నిమాపకశాఖ అధికారి మాధవనాయుడు



అగ్నిమాపక వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న జిల్లా అగ్నిమాపశాఖ అధికారి

చీరాల అర్బన్: అగ్ని ప్రమాదాల నివారణపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా అగ్నిమాపకశాఖ అధికారి సీ మాధవనాయుడు పేర్కొన్నారు. అగ్నిమాపక దినోత్సవాలను పురస్కరించుకుని ఆదివారం స్థానిక అగ్నిమాపక కేంద్రంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా సిబ్బంది అగ్నిమాపక పతాకానికి గౌరవ వందనం చేశారు. అగ్నిమాపక శాఖలో పనిచేసి అమరులైన సిబ్బందికి రెండు నిమిషాలు మౌనం పాటించారు. అగ్నిప్రమాదాల నియంత్రణలో ప్రతిఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలన్నారు. చిన్న చిన్న అగ్నిప్రమాదాలను నివారించేందుకు ముందుగానే గుర్తించి వాటిని నివారించవచ్చన్నారు. సరైన అవగాహన లేకపోవడం వలనే ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. అలానే ఏదైనా అగ్నిప్రమాదం జరిగితే అగ్నిమాపక శకటం వచ్చే సమయంలోగా ప్రాథమికంగా ప్రజలే స్వయంగా మంటలు అదుపుచేసేందుకు పలు రకాల చర్యలు చేపట్టాలన్నారు. ముంబైలోని దాల్ యార్డులో జరిగిన అగ్నిప్రమాదంలో అశువులుభాసిన వారికి స్మృతికి చిహ్నంగా ఏప్రిల్ 14వ నుంచి 20వ తేదీ వరకు వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం అగ్నిమాపక వారోత్సవాల కరపత్రాలను, వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా సహాయ అగ్నిమాపక అధికారి రామకృష్ణ, ఐటిసి సేఫ్టీ ఆఫీసర్ ఎంఎస్ఎన్ రెడ్డి, చీరాల నర్సింగ్ కాలేజీ విద్యార్థినులు, అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

సముద్రంలో వేటకు విరామం

- నేటి నుంచి వేట నిషేధం
- రెండున్నర నెలల పాటు అమలు
- మత్స్యకార భరోసాతో లబ్ధి



వాడరేవు తీరం ఒడ్డున నిలిపిన వలలు, పడవలు



సముద్రంలో వేటకు బయలుదేరుతున్న మత్స్యకారులు (ఫైల్)

చీరాల టౌన్: రెండున్నర నెలల పాటు సముద్ర తీర ప్రాంతాల్లో హైలెస్సా.. హైలెస్సా.. అనే మాటలు వినపడవు. తీరం ఒడ్డున మత్స్యకారుల సందడి కనిపించదు. సముద్రంలో మత్స్యకారుల బోట్లు కనిపించవు. సముద్రం బోసిగా దర్శనమివ్వబోతోంది. ప్రభుత్వం వేటపై నిషేధాజ్ఞలు జారీ చేసింది. కానీ వేట నిషేధ సమయంలో సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి మత్స్యకార భరోసా అందించి అండగా నిలిచారు. వివరాలు... ఈనెల 15 నుంచి జూన్ 15 తేదీ వరకు సముద్రంలో చేపల వేట నిలుపుదల చేస్తున్నట్లు మత్స్యశాఖ అధికారులు ప్రకటించారు. ప్రతిఏటా ఈ సమయంలో సముద్రంలో చేపలు పునరుత్పత్తి సమయం సందర్భంగా సముద్రంలో మరబోట్లు, యాంత్రీకరణ తెప్పలకు నిషేధ సమయంలో పూర్తిగా వేటను నిషేధించడం ఆనవాయితీ. నిషేధ సమయంలో మత్స్యకారులకు వైఎస్సార్ సీపీ సర్కార్ ఒక్కో కుటుంబానికి రూ.10 వేలు ఆర్థిక సాయం అందించింది. బాపట్ల జిల్లాలో రేపల్లె, నిజాంపట్నం, బాపట్ల, చీరాల, వేటపాలెం, చినగంజాం మండలాల్లో సముద్ర తీరప్రాంతం ఉంది. ఉన్న ఏడు తీరప్రాంత మండలాల్లో 76 కిలో మీటర్లు ఉన్న సముద్రతీర ప్రాంతంలో 50 వేల మంది మత్స్యకార జనాభా, 9600 మత్స్యకార కుటుంబాలు ఉన్నాయి. 25 వేల మంది మత్స్యకారులు వేటపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. ఒక్కో బోటుకు ఆరుగురు మత్స్యకారులు ఉంటారు. జిల్లాలో మోటారు, మెకనైజ్డ్ బోట్లు 2,924 పైచిలుకు బోట్లు ఉన్నాయి. సముద్రతీర ప్రాంతం జిల్లాలోని రేపల్లెలోని లంకెవానిపల్లిదిబ్బ నుంచి చినగంజాం మండలం ఏటిమొగ వరకు తీరప్రాంతం విస్తరించి ఉంది. ఈ మండలాల్లోని మత్స్యకారులు సముద్రంలో వేట చేసి మత్స్యసంపదను విక్రయిస్తూ జీవనం సాగిస్తున్నారు. జూన్ 14 వరకు సముద్రంలో వేట నిషేధం విధించడంతో మత్స్యకారుల వేట సామగ్రిని, బోట్లను ఒడ్డుకు తీసుకువచ్చి నిలుపుదల చేశారు.

అండగా మత్స్యకార భరోసా..

సాధారణంగా వాడరేవు మత్స్యకారులు కృష్ణా జిల్లా మచిలీపట్నం, నెల్లూరు జిల్లా రామాయపట్నం వరకు వేటకు వెళ్లి గురకా, పాములు, బొంత, కూనాము, వంజరం, పండుగప్పలు లాంటి చేపలను పట్టుకొస్తుంటారు. నిషేధ కాలం రెండున్నర నెలలు ఉండటంతో మత్స్యకారులు ఇబ్బందులు ఇబ్బందులకు తొలగించేందుకు ప్రభుత్వం మత్స్యకార భరోసా అందిస్తూ అండగా నిలుస్తోంది.

> **బోట్లతో వేట సాగిస్తే చర్యలు తప్పవు..**
>
> సముద్రంలో చేపల సంతానోత్పత్తి పెరిగే కారణంగా సోమవారం నుంచి జూన్ 14 వరకు వేట నిషేధం అమలు చేస్తున్నాం. సంప్రదాయ తెప్పలతో వేట సాగించుకోవచ్చు, మెకనైజ్డ్ ఇంజన్ బోట్లతో సముద్రంలో వేట సాగిస్తే చర్యలు తీసుకుంటాం. మత్స్యకారులు కేంద్రం ప్రభుత్వ ఆదేశాలు విధిగా పాటించాలి.
>
> – బి.కృష్ణకిశోర్, మత్స్యశాఖ సహాయ సంచాలకుడు, బాపట్ల

క్లుప్తంగా

జగనన్నపై దాడి అమానుష చర్య

- నల్ల బ్యాడ్జిలతో పర్చూరు అసెంబ్లీ అభ్యర్థి యడం బాలాజీ నిరసన
- దాడికి బాధ్యులైన వారిని వెంటనే శిక్షించాలని డిమాండ్

పర్చూరు (చినగంజాం): ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై శనివారం రాత్రి విజయవాడలో జరిగిన దాడి అమానుష చర్య అని వైఎస్సార్ సీపీ పర్చూరు అసెంబ్లీ అభ్యర్థి యడం బాలాజీ పేర్కొన్నారు. ఇది ప్రతిపక్షాల అతి హేయమైన చర్యగా ఆయన అభివర్ణించారు. ముఖ్యమంత్రిపై దాడికి నిరసనగా పర్చూరు బొమ్మల సెంటర్‌లోనల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ప్రతిపక్షాలు చేసిన కుట్రకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రజల్లో సీఎం జగన్‌కు వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక ఆయనపై దాడికి దిగుతున్నారని ప్రతిపక్షాలను ఉద్దేశించి ఆయన ధ్వజమెత్తారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు అండగా ఉంటున్న జగనన్నను కాపాడుకోవాల్సిన సమయం ఆసన్నమైందని ఆయన పిలుపునిచ్చారు. జగన్‌మోహన్‌రెడ్డిని కాపాడుకోలేకపోతే భవిష్యత్ అంధకారం అని హెచ్చరించారు. ఆయనపై చేసిన దాడిని యావత్ ప్రపంచం ఖండిస్తుందన్నారు. దాడికి పాల్పడిన వారిని వెంటనే శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. ఎంపీపీ మేకా ఆనందకుమారి, వైస్ ఎంపీపీ కోట ప్రసన్న, సర్పంచ్ మల్లా అంజమ్మ, మాజీ ఎంపీపీ కోట హరిప్రసాద్, పార్టీ మండల అధ్యక్షుడు కఠారి అప్పారావు, మార్టూరు మండల పార్టీ అధ్యక్షుడు పఠాన్ కాలేషావలి, వక్ఫ్‌బోర్డు కార్యదర్శి గడ్డం మస్తాన్‌వలి, నియోజక వర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మైలా చిననాగేశ్వరరావు, రాష్ట్ర విద్యార్థి విభాగం కార్యదర్శి మాచవరపు రవికుమార్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు కట్టా రత్నరాజు, నాయకులు తులసి నాగేశ్వరరావు, కోలా శ్రీనివాసరావు, గాజుల రమేష్, దాసరి వెంకట్రావు, ఆకుల హేమంత్, గాదె సురేష్, తులసి నాగమణి, గేరా స్వరాజ్ కుమార్, కూరాకుల ఇస్సాక్, కొటాపేట ప్రభుదాసు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తెలుగు క్యాలెండర్ ఆవిష్కరణ



గుంటూరు వెస్ట్: ఉగాదిని పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాలరెడ్డి, జేసీ రాజకుమారి తెలుగు క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఆదివారం స్థానిక కలెక్టరేట్‌లోని వీడియో సమావేశ మందిరంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. డీఆర్వో పెద్ది రోజా, సోషల్ వెల్ఫేర్ డీడీ మధుసూదనరావు, కలెక్టరేట్ లీగల్ సెల్ పర్యవేక్షకులు లక్ష్మయ్య, జిల్లా కోఆపరేటివ్ అధికారి వీరాచారి, చేనేత అసిస్టెంట్ డైరెక్టర్ వనజ, శిల్పారామం ఏఓ శ్రీనివాస రెడ్డి, ఎస్‌ఈ కార్పొరేషన్ ఈడీ ప్రేమ కుమారి, అధికారులు పాల్గొన్నారు.

సీఎంపై దాడి ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధం

- చంద్రబాబు రెచ్చగొట్టే వ్యాఖ్యలే ఈ దాడులకు కారణం
- ఎన్నికల కమిషన్ చంద్రబాబుపై చర్యలు తీసుకోవాలి
- రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు బ్రహ్మానందరెడ్డి



మార్టూరు: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాస్‌పై శనివారం రాత్రి జరిగిన దాడి ప్రజాస్వామ్యానికి మాయని మచ్చ అని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు బత్తుల బ్రహ్మానందరెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో అన్నారు. జనరంజక పాలన అందిస్తున్న ప్రజానేత జగన్‌కు రోజురోజుకూ పెరుగుతున్న ఆదరణను చూసి ఓర్వలేక ప్రతి పక్ష పార్టీలు ఇంత దిగజారుడు చర్యకు పాల్పడటం సిగ్గు చేటన్నారు. ఇటీవల చంద్రబాబు తన సభల్లో కార్యకర్తలనుద్దేశించి జగన్‌ను రాళ్లతోను, ఏది దొరికితే వాటితో తరిమికొట్టండి అని ఇచ్చిన పిలుపునకు వచ్చిన స్పందనే ఇది అని బత్తుల అన్నారు. ఎన్నికల కమిషన్ ఈ వ్యాఖ్యలపై పూర్వపరాలు పరిశీలించి చంద్రబాబుపై తగు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. లక్షలాది మంది ప్రజానీకం మధ్య సీఎంపై బహిరంగంగా దాడికి పాల్పడిన వారిని అధికారులు గుర్తించి, వారి వెనుక ఉన్న బడా నాయకుల బండారం బయట పెట్టాలని బత్తుల కోరారు. రాళ్లదాడిని ఒక పక్క ఖండిస్తూనే మరో పక్క తమ పార్టీ నాయకుల చేత జగన్‌పై విమర్శలు గుప్పించటాన్ని చంద్రబాబు రెండుకళ్ల సిద్ధాంతానికి నిదర్శనమని ఆయన ఎద్దేవా చేశారు.

కూటమికి ఓటమి భయం పట్టుకుంది..

ఓటమి భయంతో ప్రతి పక్షాలు అవలంభించిన కుట్రను రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి ఒక్కరూ ఖండించటం ద్వారా ప్రజాస్వామ్యానికి మద్దతుగా నిలబడాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రతిపక్షాలు రాళ్లతో భౌతికదాడికి మాత్రమే పాల్పడగలిగారని, కోట్లాది మంది హృదయాల నుంచి వైఎస్ జగన్‌ను తొలగించటం చంద్రబాబు తరం కాదన్నారు. ప్రస్తుత ప్రభుత్వం అవలంభిస్తున్న సంక్షేమ పథకాలను తాము గెలిస్తే కొనసాగిస్తామని చెప్పలేని చంద్రబాబు ఓటమి భయంతోనే ఇలాంటి హేయమైన చర్యలకు పాల్పడుతున్నారని అన్నారు. సీఎం జగన్‌కు కోట్లాది మంది ప్రజల అభిమానం రక్షణ కవచంగా ఉంటుందని.. ఎన్ని పార్టీలు కూటమిగా వచ్చినా ఆయనను ఏమి చేయలేవని బత్తుల అన్నారు. వీలైనంత త్వరగా సీఎంపై రాళ్లదాడికి పాల్పడిన దుండగులను అధికారులు గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

ఊసరవెల్లి కూడా సిగ్గుపడేలా బాబు రాజకీయాలు

- వైఎస్సార్ సీపీ పర్చూరు అసెంబ్లీ అభ్యర్థి యడం బాలాజీ
- పూనూరులో ఎన్నికల ప్రచారం



మహిళకు నమస్కరిస్తున్న యడం బాలాజీ

యద్దనపూడి: తెలుగుదేశం అధినేత చంద్రబాబు తన రాజకీయ స్వలాభం కోసం ఎంతకైనా బరితెగిస్తారని.. అతని నీచ రాజకీయాలకు ఊసరవెల్లి కూడా సిగ్గుపడుతుందని వైఎస్సార్ సీపీ పర్చూరు ఎమ్మెల్యే అభ్యర్థి యడం బాలాజీ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని పూనూరు గ్రామంలో ఎన్నికల ప్రచారయాత్రలో పాల్గొన్నారు. ఈసందర్భంగా వైఎస్సార్ సీపీ నాయకులు ఆయనకు గజమాలతో ఘనంగా స్వాగతం పలికారు. ఆయన మాట్లాడుతూ 13 ఏళ్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు ముఖ్యమంత్రి పీఠం కోసం ఎన్నో రాజకీయ పార్టీలతో పొత్తు పెట్టుకున్నారన్నారు. గతంలో బీజేపీతో పొత్తు పెట్టుకొని సోనియాను తెగ తిట్టారని, మళ్లీ 2019 ఎన్నికల్లో అదే కాంగ్రెస్ పార్టీతో పొత్తు పెట్టుకున్నారన్నారు. మళ్లీ ఇప్పుడు బీజేపీ, జనసేనతో పొత్తు పెట్టుకొని అధికార పీఠం కోసం ఎన్నో కుయుక్తులు పన్నుతున్నారన్నారు.

సింహం సింగిల్‌గా వస్తుంది..

సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మాత్రం ఏ రాజకీయ పార్టీతో పొత్తు లేకుండా ఒంటరిగా ఎన్నికల్లో పోటీ చేస్తున్నారని, మీకు మేలు జరిగితేనే వైఎస్సార్ సీపీకి ఓటు వేయాలని చెప్పిన గుండె ధైర్యం ఉన్న నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డేనన్నారు. సీఎంగా మరో మారు జగన్ మళ్లీ అధికారంలోకి రాగానే మరిన్ని సంక్షేమ పథకాలు అందజేస్తారని యడం బాలాజీ పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎంపీగా నందిగం సురేష్‌ను, ఎమ్మెల్యే తన్ను గెలిపించాలని కోరారు. అనంతరం పల్లెనిద్ర కార్యక్రమంలో భాగంగా పూనూరులో బసచేశారు. నియోజకవర్గ ఎస్సీసెల్ అధ్యక్షుడు పాలెపోగు రాంబాబు, సర్పంచ్ మేకా సుధాకర్, యూత్ విభాగం అధ్యక్షుడు బొబ్బేపల్లి శ్రీకాంత్, పఠాన్ అయూబ్‌ఖాన్, మేకా సుగుణరావు, తిరుమలశెట్టి రామకష్ణ, సంపతి శివుడు, కంచర్ల గోపయ్య, తెలగతోటి పోలు, కుంచపు భూపతి, మేకా అక్కయ్య, సన్నెబోయిన వెంకటప్పయ్య, జంపాని కోటేశ్వరావు, దొడ్డా రవి, నక్కా పోతిరెడ్డి, చిలుకూరి కష్ణయ్య, ధూళిపాళ్ల వేణు, చెరుకూరి వేణు, మారెళ్ల శ్రీధర్, గనిపిశెట్టి శ్రీనివాసరావు, అట్లూరి లక్ష్మీనారాయణరెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జిల్లాలో కట్టుదిట్టంగా నిఘా వ్యవస్థ

జిల్లా ఎస్పీ వకుల్‌జిందాల్



బాపట్లటౌన్: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా నిఘా వ్యవస్థను పటిష్టపర్చామని జిల్లా ఎస్పీ వకుల్‌జిందాల్ తెలిపారు. ఆదివారం జిల్లా వ్యాప్తంగా చేపట్టిన తనిఖీలపై ఎస్పీ వకుల్‌జిందాల్ విలేకరులతో మాట్లాడారు. జిల్లావ్యాప్తంగా ఉన్న ప్రధాన రహదారులు, కూడళ్ల ద్వారా వెళ్తున్న బస్సులు, లారీలు, కార్లు, ఆటోలు, గూడ్స్ వాహనాలు, ద్విచక్ర వాహనాలు, ఇతర వాహనాలను పోలీస్‌లు క్షుణ్ణంగా తనిఖీలు చేస్తున్నారన్నారు. ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా సరైన ఆధారాలు చూపించకుండా తరలించే నగదు, ఆభరణాలు, అక్రమ మద్యం, మాదకద్రవ్యాలు, ప్రజలను ప్రలోభాలకు గురి చేయడానికి ఉపయోగించే బహుమతులు, ఇతర వస్తువులను సీజ్ చేస్తున్నామన్నారు. ఎన్నికల నియమావళి అమలులో ఉన్న నేపథ్యంలో ప్రజలు ఇతర ప్రాంతాలకు వెళ్ళేటప్పుడు రూ.50 వేలకు మించి నగదు, ఎక్కువ నగలు తీసుకువెళ్లరాదన్నారు. ఒకవేళ అవసరాల రీత్యా తీసుకెళ్తే సంబంధిత ఆధారాలు, ధ్రువీకరణ పత్రాలను అధికారులకు చూపించాలన్నారు. ఎన్నికల నియమావళిని అందరూ పాటిస్తూ వాహన తనిఖీలు చేస్తున్న పోలీసులకు ప్రజలు సహకరించాలన్నారు.

అంబేడ్కర్ ఆశయాలు యువతకు ఆదర్శం

అడిషనల్ ఎస్పీ టి.పి. విఠలేశ్వర్



అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్

బాపట్లటౌన్: భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్ తెలిపారు. అంబేడ్కర్ జయంతిను పురస్కరించుకొని జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆదివారం అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. అడిషనల్ ఎస్పీ టి.పి. విఠలేశ్వర్ మాట్లాడుతూ దేశంలో అసమానతలు లేని సమాజాన్ని నిర్మించడానికి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విశేష కృషిచేశారన్నారు. భారతదేశ రాజ్యాంగానికి దిశానిర్దేశం చేసిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అన్నారు. బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతికోసం అంబేడ్కర్ విశేష కృషిచేశారన్నారు. న్యాయవాదిగా, ఆర్థిక వేత్తగా, రాజకీయ వేత్తగా, రాజ్యాంగ నిర్మాతగా అన్నిటికి మించి సామాజిక సంస్కర్తగా అంబేడ్కర్ అందించిన సేవలు చిరస్మరణీయమని, అంటరానితనంపై అలుపెరగని పోరాటం చేశారన్నారు. డీసీఆర్‌బి సీఐ బాలమురళీకృష్ణ, వెల్ఫేర్ ఆర్‌ఐ డి.శ్రీనివాసరెడ్డి, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

భవనం శ్రీనివాసరెడ్డిపై సస్పెన్షన్ ఎత్తివేత



చినగంజాం: బాపట్ల జిల్లా పర్చూరు నియోజకవర్గానికి చెందిన భవనం శ్రీనివాసరెడ్డిపై గతంలో విధించిన సస్పెన్షన్‌ను ఎత్తి వేస్తున్నట్లు తాడేపల్లిలోని వైఎస్సార్ సీపీ కేంద్ర కార్యాలయం నుంచి ఆదివారం ఆదేశాలు అందాయి. పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహనరెడ్డి ఆదేశాల మేరకు సస్పెన్షన్ ఎత్తివేస్తున్నట్లు, క్రమ శిక్షణ కమిటీ సిఫార్సుల మేరకు పార్టీ అధ్యక్షుడు నిర్ణయం తీసుకున్నారన్నారు. ఈమేరకు పార్టీలోకి తీసుకున్నట్లు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.

వైఎస్సార్ సీపీ అఖండ విజయం ఖాయం



ఇంటింటి పర్యటన చేస్తున్న వైఎస్సార్ సీపీ అద్దంకి అభ్యర్థి చిన హనిమిరెడ్డి

- వైఎస్సార్ సీపీ అద్దంకి అసెంబ్లీ అభ్యర్థి చిన హనిమిరెడ్డి
- అద్దంకి 19, 20 వార్డుల్లో ఇంటింటి ప్రచారం

అద్దంకి రూరల్: సార్వత్రిక ఎన్నికల్లో అద్దంకిలోనూ.. రాష్ట్రం వ్యాప్తంగా వైఎస్సార్ సీపీ అఖండ విజయాన్ని సాధిస్తుందని వైఎస్సార్ సీపీ అద్దంకి అసెంబ్లీ అభ్యర్థి పానెం చిన హనిమిరెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం రాత్రి అద్దంకిలోని 19, 20 వార్డుల్లో ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా హనిమిరెడ్డి ప్రచార పత్రాలను అందజేస్తూ ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించి వారి సమస్యలను తెలుసుకున్నారు. ప్రచారానికి వచ్చిన హనిమిరెడ్డికి వార్డులోని ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న పాలనలో ప్రజలు సుఖసంతోషాలతో ఉన్నారన్నారు. ప్రతి ఇంటిలో మేలు జరిగితేనే ఓటు వేయమని చెప్పే దమ్ము దేశంలో ఒక్క జగనన్నకే ఉందన్నారు. గతంలో మూడుసార్లు గెలిచిన ఎమ్మెల్యే సమస్యలను వదిలేసి అద్దంకిని ఏవిధంగా అభివృద్ధి చేయలేదన్నారు. తనకు ఒక్క అవకాశం కల్పిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు.

అబద్ధాల కూటమి అది..

తెలుగుదేశం పార్టీ పాలనలో పెద్దలే లబ్ధి పొందారని, పేదలకు ఏవిధంగా న్యాయం జరగలేదన్నారు. జగనన్న పాలనతో బడుగు, బలహీన, పేదలందరూ సంతోషంగా ఉన్నారన్నారు. టీడీపీ కూటమి చెప్పే అబద్ధాలను నమ్మవద్దన్నారు. స్థానిక ఎమ్మెల్యే ఓటమి భయంతో తనపై ఎల్లో మీడియాతో కలిసి దుష్ప్రచారాలు చేయిస్తున్నాడన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థిగా నందిగం సురేష్‌కు, అద్దంకి అసెంబ్లీ అభ్యర్థిగా తనను, రెండుసార్లు బటన్‌నొక్కి ఆశీర్వదించాలన్నారు. అనంతరం ప్రచార కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే సంక్షేమం, అభివృద్ధి

వైఎస్సార్ సీపీ చీరాల ఎమ్మెల్యే అభ్యర్థి వెంకటేష్‌ను ఆశీర్వదించాలని సతీమణి కరణం గీత ప్రచారం



కరపత్రాలు అందించి ఓటు అభ్యర్థిస్తున్న కరణం గీత, సుధారాణి

చీరాల అర్బన్: సీఎం జగన్‌మోహన్‌రెడ్డితోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమవుతుందని వైఎస్సార్ సీపీ చీరాల అసెంబ్లీ అభ్యర్థి కరణం వెంకటేష్ సతీమణి కరణం గీత, ఎమ్మెల్యే కరణం బలరాం కుమార్తె గోరంట్ల సుధారాణిలు పేర్కొన్నారు. ఆదివారం మహాత్మా గాంధీ హౌసింగ్ కాలనీలో వెంకటేష్‌కు మద్దతుగా వారు ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ దేశ చరిత్రలో గతంలో ఎన్నడూలేని విధంగా అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి సంక్షేమం చేరిందన్నారు. ప్రజా సంక్షేమానికి ఇంత పెద్ద మొత్తంలో నిధులు ఖర్చు చేసిన ప్రభుత్వం రాష్ట్ర చరిత్రలో మరొకటి లేదన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా సీఎం జగన్ సాగించిన పాలనపై రాష్ట్ర ప్రజలు సంతృప్తిగా ఉన్నారన్నారు. తన పాలనలో మంచి జరిగితేనే తనను ఆశీర్వదించడం టూ ప్రజల ముందుకు వచ్చిన ఏకైక నాయకుడు జగన్ మాత్రమేనన్నారు. అలానే చీరాల నియోజకవర్గంలో కనీవినీ ఎరుగని రీతిలో పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు అందుబాటులో నిలిచామన్నారు.

నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశాం..

నియోజకవర్గంలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించి వారికి మెరుగైన సేవలందించామన్నారు. పట్టణంలో విశాలమైన రోడ్లు, డ్రైన్లు వంటి మౌలిక వసతులు ప్రజలకు అందించామన్నారు. ప్రభుత్వ పథకాలను అర్హులందరికీ అందించి ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, వెంకటేష్‌లు ఎంతో కృషి చేశారన్నారు. చీరాల ఎమ్మెల్యేగా కరణం వెంకటేష్, బాపట్ల ఎంపీ అభ్యర్థిగా నందిగం సురేష్‌ను గెలిపించాలని వారు ప్రజలను కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ చిమటా సాంబు, రాష్ట్ర మహిళా జాయింట్ సెక్రటరీ మల్లెల లలిత, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ మల్లి వైష్ణవి, 10వ వార్డు కౌన్సిలర్, క్లస్టర్–2 మహిళా ఇన్‌చార్జి గోలి స్వాతి, కో–ఆప్షన్ మెంబర్ షేక్ ఫాతిమా, చీరాల మండల మహిళా అధ్యక్షురాలు శీలం వెంకటేశ్వరమ్మ, రామన్నపేట సర్పంచ్ కందేటి రమణ, కౌన్సిలర్ చీమకుర్తి బాలకృష్ణ, తోకల అనిల్, షేక్ మహిమూద్, వాసిమళ్ల శ్రీను, వాసు, చిన్ని లీలాధరరావు, వలివేటి రాము, వలివేటి సతీష్, ఎం.శివ, శిఖాకొల్లి వెంకటేశ్వర్లు, పచ్చిపులుసు శంకర్, వేమా శ్రీనివాసరావు, ఆలపాటి నాగశ్రీను, అన్నపూర్ణ, విజయలక్ష్మి, పార్వతి, ఆదిలక్ష్మి పాల్గొన్నారు.

ప్రాణాలమీదకు తెచ్చిన పానియాలు

- ఇళ్ల ముందుకు వచ్చిన బండిలో డ్రింక్స్ తాగి పదిమంది విద్యార్థులకు తీవ్ర అస్వస్థత
- చిలకలూరిపేట, గుంటూరుల్లోని ఆస్పత్రుల్లో చికిత్స



గుంటూరులోని ఒక ప్రైవేటు ఆస్పత్రి ఐసీయూలో చికిత్స పొందుతున్న చిన్నారులు

బల్లికురవ: వేసవి తాపం తీర్చుకునేందుకు ఇంటి ముందుకు అమ్మకానికి వచ్చిన శీతల పానియాలు తాగి పదిమంది చిన్నారులు అస్వస్థతకు గురయ్యారు. శనివారం ఈ ఘటన జరగ్గా.. విషయం ఆదివారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే బాపట్ల జిల్లా బల్లికురవ మండలంలోని నక్కబొక్కలపాడు గ్రామం, బీసీ, ఎస్సీ, కాలనీలో శనివారం విద్యార్థులు శనివారం మధ్యాహ్నం ఇంటి ముందు అమ్మకానికి వచ్చిన బండి దగ్గర లస్సీ, లెమన్, ఆరెంజ్, బాదంపాలు తాగారు. తాగిన గంటసేపటికే స్పృహతప్పి పడిపోయారు. ఆందోళనకు గురైన తల్లిదండ్రులు హుటాహుటిన బిడ్డలను తీసుకుని చిలకలూరిపేట, గుంటూరుల్లోని ప్రైవేటు ఆస్పత్రులకు చికిత్సకు తీసుకెళ్లారు. వైద్యులు ఐసీయూలో ఉంచి చికిత్స అందిస్తున్నారు. చికిత్స పొందుతున్న వారిలో గాలి నిత్య, దీక్షిత్‌బాబు, జంగ్రాజుపల్లి గ్లోరియా, నిడమానూరు వెంకటసాయి, గోరికపూడి జెస్సీ, గెల్లా అక్షర, సహస్ర, గౌతమ్, అలిపినేని ధనుష్, గెల్లా రాహుల్ ఉన్నారు.

మంచి జరిగితేనే ఓటు వేయండి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కరణం బలరాం

పందిళ్లపల్లి ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే కరణం

వేటపాలెం: మీ ఊర్లో మార్పును గమనించండి.. గతంలో పాలనలో నేటి జగనన్న పాలనలో తేడా గుర్తించి, మంచి జరిగితేనే ఓటు వేయండని చీరాల నియోజవర్గ ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి పేర్కొన్నారు. ఆదివారం రాత్రి పందిళ్లపల్లిలో ఆర్‌బీకే చైర్మన్ పల్లపోలు శ్రీనివాసరావు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పాతతరం వాళ్లను వదిలేయండి.. భవిష్యత్‌కు బంగారుబాట వేసు కోవాలంటే ఎలాంటి పాలన అవసరమో ప్రజలకు చెప్పండి అన్నారు. ఎన్నికలు దగ్గరపడితే ప్రతిపక్షాలు నోటికొచ్చినట్లు హామీలు గుప్పిస్తాయని, ఇవన్నీ కూడా ఓట్లు దండుకోవడానికి మాత్రమేనని గుర్తుచేశారు. గతంలో నాయకుల పాలనలో ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారని గుర్తుచేశారు. అటువంటి వాళ్లు ఇప్పుడు నీతులు చెబుతున్నారని విమర్శించారు. మంచి జరిగితేనే తనకు ఓట్లు వేయాలని కోరారు. కరణం వెంకటేష్‌కి ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. పార్టీ మండల అధ్యక్షుడు బొడ్డు సుబ్బారావు, మహిళా అధ్యక్షురాలు మద్దులూరి సీతామహాలక్ష్మి, గవిని శ్రీనివాసరావు, ఆవులు అశోక్, రొండా భరత్, జిడుగు మస్తాన్, చంద్రమోహన్, కార్యకర్తలు పాల్గొన్నారు.

హోరాహోరీగా వాలీబాల్ టోర్నీ

యద్దనపూడి: అంబేడ్కర్ 133వ జయంతిని పురస్కరించుకుని మండలంలోని ఉన్నవలో జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ పోటీలు నిర్వహిస్తున్నారు. గ్రామానికి చెందిన అంబేడ్కర్ యువజన సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ పోటీలకు ఉమ్మడి గుంటూరు జిల్లాలతో పాటు ప్రకాశం జిల్లాకు చెందిన 25 జట్లు పాల్గొన్నాయి. గ్రామంలోని ఉదయపురి కాలనీలో ఈనెల 11వ తేదీ నుంచి ఈ పోటీలు కొనసాగుతున్నాయి. పగలు ఎండ తీవ్రత అధికంగా ఉన్నందున రాత్రివేళల్లో ఫ్లడ్‌లైట్ల వెలుగుల్లో ఆయా జట్లు హోరాహోరీగా తలపడుతున్నాయి. దీంతో గ్రామస్తులే కాకుండా సమీప ప్రాంతాలకు చెందిన క్రీడాభిమానులు భారీగా తరలివచ్చి ఆసక్తిగా తిలకిస్తూ క్రీడాకారుల్ని ప్రోత్సహిస్తున్నారు. పోటీల్ని ఉన్నవ గ్రామ సర్పంచ్ దంటూ సరళ, రామారావు దంపతులు పర్యవేక్షిస్తున్నారు. యువజన సమాఖ్య సభ్యులు దంటూ శ్రీకాంత్, కొర్నెపాటి ప్రభుదాసు, మద్దు విజయపవన్, మద్దు జాన్‌బెన్నీ, కూరాకుల వర్ధన్‌రావు నిర్వహణ బాధ్యతలు చేపట్టారు.

సీఎం జగన్‌పై దాడి పిరికిపందల చర్య

నిరసన వ్యక్తం చేసిన వైఎస్సార్ సీపీ చీరాల అసెంబ్లీ అభ్యర్థి వెంకటేష్

చీరాల: జననేత, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న సిద్ధం సభలు, మేమంతా సిద్ధం బస్సు యాత్ర విజయవంతం కావడంతో ఓర్వలేక దాడి చేయడం పిరికిపందల చర్య అని వైఎస్సార్ సీపీ చీరాల అసెంబ్లీ అభ్యర్థి కరణం వెంకటేష్ పేర్కొన్నారు. సీఎం జగన్‌పై దాడిని నిరసిస్తూ ఆదివారం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహం వద్ద నల్లబ్యాడ్జీలు ధరించి వెంకటేష్, పార్టీ నాయకులు శాంతియుతంగా మౌన ప్రదర్శన చేపట్టారు. ఈసందర్భంగా కరణం వెంకటేష్ మాట్లాడుతూ సీఎం జగన్‌కు వస్తున్న ప్రజాదరణ, ఎన్నికల్లో విజయం వైపు దూసుకెళ్తున్న జగనన్నపై దాడి చేయడం అత్యంత దుర్మార్గమైన చర్య అన్నారు. టీడీపీ నాయకులు సీఎంపై దాడి చేయడం తమని కలచివేసిందన్నారు. సిగ్గుమాలిన రాజకీయాలు చేయడంలో సిద్ధహస్తుడైన చంద్రబాబు అండ్ టీం దాడికి ఉసిగొల్పడం హేయమైన చర్య అన్నారు. 40 ఏళ్ల రాజకీయ చరిత్ర, 14 ఏళ్లు సీఎంగా పనిచేసిన చంద్రబాబు కుటిల రాజకీయ కుయుక్తులు జగనన్నపై ప్రయోగించడాన్ని రాష్ట్ర ప్రజలందరూ చూస్తున్నారన్నారు.

ఫ్యాన్ గాలికి కొట్టుకుపోవడం ఖాయం..

మే 13న జరగే ఎన్నికల్లో ఫ్యాన్ జోరుకు సైకిల్ పత్తా లేకుండా పోతుందన్నారు. టీడీపీని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని, జననేత జగన్‌మోహన్‌రెడ్డికి పట్టం గట్టేందుకు ఫ్యాన్ గుర్తుపై ఓట్లేసి గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని వెంకటేష్ అన్నారు. జగనన్నపై దాడి చేసిన దుండగులను త్వరగా పట్టుకుని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. మాజీ ఎంపీ చిమటా సాంబు, మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వైస్‌చైర్మన్ జైసన్‌బాబు, మున్సిపల్ కౌన్సిలర్లు మల్లెల లలిత, కంపా అరుణ్, ఎబినేజర్, బత్తుల అనీల్, వివిధ హోదాల్లోని నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దుశ్చర్యలు మానుకోకపోతే పుట్టగతులుండవు

- వైఎస్సార్ సీపీ అద్దంకి ఎమ్మెల్యే అభ్యర్థి పానెం చిన హనిమిరెడ్డి
- అద్దంకి – నార్కెట్‌పల్లి రహదారిపై నిరసన ర్యాలీ

అద్దంకి రూరల్: దుశ్చర్యలు మానుకోకపోతే తెలుగుదేశం పార్టీకి పుట్టగతులుండవని వైఎస్సార్ సీపీ అద్దంకి అసెంబ్లీ అభ్యర్థి పానెం చిన హనిమిరెడ్డి అన్నారు. శనివారం విజయవాడలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిపై జరిగిన దాడిని ఖండిస్తూ ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయం ఎదుట అద్దంకి–నార్కెట్‌పల్లి నామ్ రహదారిపై నిరసన కార్యక్రమం, ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా చిన హనిమిరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రతిపక్షాలు ఏకమై సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని అంతమొందించటానికి కుట్రలు పన్నుతున్నారన్నారు. దానిలో భాగంగానే ఇలాంటి దాడులకు ఒడిగడుతున్నారన్నారు. బస్సుయాత్రలకు, సిద్ధం సభలకు వస్తున్న ప్రజాదరణ చూసి రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఓటమి చెందుతామని చంద్రబాబు భయపడిపోయారన్నారు. కాబట్టే నీచ రాజకీయాలకు, దాడులకు పాల్పడుతున్నారన్నారు. ఓటమి భయంతో ఏం చేస్తున్నాడో తెలియని ఉన్మాదంలో చంద్రబాబు ఉన్నాడన్నారు. ప్రజలంతా జగన్‌మోహన్‌రెడ్డి వైపే ఉన్నారన్నారు. తెలుగుదేశం పార్టీ వారే ఛీకొట్టే విధంగా చంద్రబాబు నాయుడు ప్రవర్తిస్తున్నారన్నారు. నియోజకవర్గ పార్టీ పరిశీలకుడు మారం వెంకారెడ్డి, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు జ్యోతి హనమంతరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ పద్మేష్, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అగ్నిమాపక వారోత్సవాల వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

నరసరావుపేట: అగ్నిమాపక శాఖ వారోత్సవాల మొదటి రోజైన ఆదివారం జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ కలెక్టరేట్‌లో వాల్‌పోస్టర్, కరపత్రాలను ఆవిష్కరించారు. స్థానిక అగ్నిమాపక కేంద్రంలో జిల్లా విపత్తుల స్పందన, అగ్నిమాపక అధికారి యస్.శ్రీధర్ అగ్ని ప్రమాదాల్లో మృతి చెందిన సిబ్బందికి నివాళులు అర్పించారు. అనంతరం అగ్నిమాపక పరికరాల ప్రదర్శనను ప్రారంభించారు. జిల్లా రెవెన్యూ అధికారి కె.వి నాయకం, నరసరావుపేట కేంద్రం అధికారి ఎం.వి.సుబ్బారావు, సిబ్బంది పాల్గొన్నారు.